సారంగాపూర్ : గ్రామస్తులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్

కడెం : మాట్లాడుతున్న డీఆర్డీవో విజయలక్ష్మి

నిర్మల్‌అర్బన్ : దరఖాస్తుదారులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్

ప్రజాపాలనను వినియోగించుకోవాలి

- అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్
- కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ
- ఊరూరా గ్రామసభలు

సారంగాపూర్, జనవరి 2 : ప్రజాపాలన కార్యక్రమాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ శాఖ అదనపు కలెక్టర్ కిశోర్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం వంజర్ గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామసభను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమ కోసం ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశ పెట్టిందని ప్రతి లబ్ధిదారుడు పథకాలను వినియోగించుకోవాలన్నారు. దరఖాస్తు ఫారాలు తప్పులు లేకుండా సక్రమంగా నింపాలన్నారు. ప్రజలకు అందుబాటులో అవసరమైనన్ని దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉన్నాయన్నారు. సర్పంచ్ లస్మయ్య, నాయకులు సత్యపాల్, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

కడెంలో..

కడెం, జనవరి 2 : మండలంలోని నర్సాపూర్, ధర్మాజిపేట, అంబారిపేట, కొండుకూర్ గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తులను స్థానిక మండల అధికారులతో కలిసి డీఆర్డీవో విజయ లక్ష్మి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ వరకు నిర్వహించే ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజలు పథకాల కోసం దరఖాస్తులను చేసుకో వాలని కోరారు. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీవో ఉపేందర్, సర్పంచులు గోళ్ల వేణుగోపాల్, ఒర్సు వెంకటేశ్, బాదే రావు, కొప్పుల లక్ష్మి, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌లో..

నిర్మల్ అర్బన్, జనవరి 2 : ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్మల్‌లోని బర్కత్ పుర, మంజులాపూర్, రాంనగర్ కాలనీల్లో నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి దరఖాస్తులను సమర్పించారు. అభయహస్తం పథకంపై అధికారులు ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

భైంసాలో..

భైంసా, జనవరి 2 : భైంసాలోని కోర్భగల్లిలో 23, 24, 25 వార్డులకు సంబం ధించి ప్రజా పాలనలో దరఖాస్తులు స్వీకరిం చారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని పలువురు పేర్కొన్నారు. ఇందులో మున్సిపల్ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

దిలావర్‌పూర్ జనవరి 2 : ఐదు గ్యారంటీల కోసం అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. న్యూ లోలం, గుండంపల్లి గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం దరఖాస్తుదారులతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. ఎంపీడీవో మోహన్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

భైంసా : దరఖాస్తులను స్వీకరిస్తున్న సిబ్బంది

తానూర్‌లో..

తానూర్,జనవరి 2 : మండలంలోని ఎల్వి, హిప్నెల్లిచ హంగిర్గా, దహగాం గ్రామాల్లో అధికారులు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. అభయహస్తం దరఖాస్తులను స్వీకరించారు. తహసీల్దార్ లింగామూర్తి, ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, సర్పంచ్‌లు బాలాజీ, శ్యామ్ రావు, సావిత్రి, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో..

ఖానాపూర్, జనవరి 2 : 7, 8 వార్డుల్లో మున్సిపల్ అధికారులు ప్రజల నుంచి అభయ హస్తం దరఖాస్తులు స్వీకరించారు. ఆయా వార్డుల్లో కాలనీల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దరఖాస్తు చేసుకున్నారు. కౌన్సిలర్లు, నాయకులు సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మణచాందలో..

లక్ష్మణచాంద, డిసెంబర్ 2 : వడ్యాల్, కనకాపూర్, బోరిగాం గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కనకాపూర్ గ్రామంలో 446, రేషన్ కార్డుకోసం 172, వడ్యాల్‌లో 903, రేషన్ కార్డులకోసం 230, బోరిగాంలో 366చ. రేషన్‌కార్డుల కోసం 57 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో, సర్పంచ్‌లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దస్తురాబాద్‌లో..

దస్తురాబాద్, జనవరి 2 : మండలంలోని గొడిసెర్యాల, గొడిసెర్యాల(జీ)లో ప్రజా పాలన కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను ప్రజాప్రతినిధులు, అధికారులు స్వీకరించారు. అర్హులైన వారు పథకాల కోసం దరఖాస్తులు అందించాలని సూచించారు.

ముథోల్‌లో..

ముథోల్, జనవరి 2 : బ్రహ్మణ్‌గాం, ఆష్టా, ఎడ్‌బిడ్, ఎడ్‌బిడ్ తండా గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తులను తహసీల్దార్ అతిఖొద్దీన్, ఎంపీడీవో సురేశ్ స్వీకరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కుంటాలలో..

కుంటాల, జనవరి 2 : మండలంలోని ఓలా, లింబా (కే), లింబా (బీ), సూర్యాపూర్ గ్రామాల్లో అభయ హస్తం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ జరిగింది. లింబా (కే) కౌంటర్ల వద్ద ప్రజలు ఒకేసారి ఫారాలు ఇవ్వడానికి ఎగబడడంతో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. జడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న, ఎంపీపీ అప్క గజ్జారాం సర్పంచ్‌లు ఖనీష్ పాతిమా, ఆనంద్ రావు, మల్లేశ్, ఎంపీటీసీలు, ప్రత్యేకాధికారి మసాన్ రావు, టీం లీడర్లు, దేవేందర్ రెడ్డి, ఎజాజ్ అహ్మద్, సిబ్బంది ఉన్నారు.

సిబ్బంది మెరుగైన సేవలందించాలి

దవాఖానను సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 2 : ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ పేర్కొన్నారు. నిర్మల్‌లోని రాంనగర్ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఆయన వార్డులను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. దవాఖానకు వచ్చే వారికి అన్ని రకాల వైద్య సేవలందించాలని సిబ్బందిని ఆదేశించారు. రోగులకు అందిస్తున్న మందులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డా.శ్వేత, సీవో రమణ, సూపర్‌వైజర్ మతిన్, వైద్య సిబ్బంది ఉన్నారు.

విద్యతో పాటు వినోదం ఎంతో అవసరం

ప్రతిభ చూపిన విద్యార్థులతో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

నిర్మల్ అర్బన్, జనవరి 2 : విద్యార్థులకు విద్యతో పాటు వినోదం ఎంతో అవసరమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అల్ఫోర్స్ పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. నిర్మల్ జిల్లాలో నిర్వహించిన ఒలంపియాడ్‌లో ప్రతిభ చూపిన అలినా నాజ్, సయ్యద్ మిస్బా ఫాతిమా, నాగచైతన్య, ముజఫ్ఫార్ అహ్మద్ ఖాన్‌ను అభినందించారు. విద్యార్థులు రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు.

వాహనం ఢీకొని ఒకరి మృతి

సోన్, జనవరి 2 : సోన్ మండలంలోని కడ్తాల్ వై జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై మంగళవారం ఉదయం వాహనం ఢీకొన్న ఘటనలో జాప్రాపూర్ గ్రామానికి చెందిన తొండకూరి సైదు (57) మృతి చెందినట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు. తొండకూరి సైదు కడ్తాల్‌లోని ఓ ప్రైవేటు కంపెనీలో విధులు ముగించుకొని తిరిగి ఇంటికెళ్తుండగా ఎదురుగా వస్తున్న కంటైనర్ ఢీకొట్టింది. ఆయనను దవాఖానకు తరలించగా ఆయన అప్పటికే మృతి చెందాడు. కంటైనర్ డ్రైవర్ జంషెద్ నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నూతన కార్యవర్గం

తానూర్, జనవరి 2 : మండల కేంద్రంలో మంగళవారం భారతీయ బౌద్ధ మహాసభ మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భారతీయ బౌద్ధమహాసభ అధ్యక్షుడిగా పవార్ పూర్యకాంత్, ఉపాధ్యక్షుడిగా భీంరావు పవార్, సంస్కార్ ఉపాధ్యక్షుడిగా నాగోరావు లోకండే, సభ్యులుగా ప్రకాశ్ బేజ్‌రే, గంగాధర్, మహదవ్‌చంద్రే, గౌతమ్ జవారే, గౌతమ్ పవార్, రమేశ్ వాగ్‌మారే, సాయినాథ్ భద్రే, రామ్‌చందర్ , దిలీప్ లోకండే, నగేశ్, ఏశ్వంత్, విలాస్ , పవార్‌ను ఎన్నుకున్నారు.

జిల్లా వాసులకు రాష్ట్ర కార్యవర్గంలో చోటు

కార్యవర్గంలో చోటు దక్కించుకున్న జిల్లా వాసులను అభినందిస్తున్న ప్రతినిధులు

నిర్మల్ అర్బన్, జనవరి 2 : తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని పీఆర్టీయూ భవన్‌లో రాష్ట్ర స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు ప్రతినిధులు పాల్గొన్నారు. నిర్మల్ జిల్లాకు చెందిన పలువురు కార్యవర్గంలో చోటు దక్కించుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బీ వెంకట్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నరహరి ఎన్నికయ్యారు. వీరిని జిల్లా అధ్యక్షుడు వినోద్, ప్రధాన కార్యదర్శి సిర్గ రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్ కుమార్ అభినందించారు.

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

ఖానాపూర్ టౌన్, జనవరి 2 : నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలు అడ్డుకట్టవేయడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని నిర్మల్ డీఎస్పీ అల్లూరి గంగారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఖానాపూర్‌లోని రాజీవ్‌నగర్ కాలనీలో ఫ్రెండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 20 సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీఐ దబ్బెట మోహ న్, ఎస్ఐలు లింబాద్రి, కే రాజు, రజనీకాంత్, ఫ్రెండ్స్ సొసైటీ గౌరవ అధ్యక్షుడు బాలాజీ, అధ్యక్షుడు పడాల లక్ష్మీనారాయణ, పరిమాళ్, మనోహర్ స్వామి, కౌట మహేశ్ వెంకట్రాములు, రమణ, రాజేశ్వర్, రేవంత్, జంగిలి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ అల్లూరి గంగారెడ్డి

సహకార శాఖను ముందుంచుదాం

డీసీవో శ్రీనివాస్‌రెడ్డిని అభినందిస్తున్న ఉద్యోగులు

నిర్మల్ టౌన్, జనవరి 2 : సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్మల్ జిల్లాలో ఈ ఏడాది నిర్దేశించిన లక్ష్యం మేరకు అభివృద్ధి సాధించేలా కృషి చేస్తామని జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం సహకార శాఖ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు కొత్త సంవత్సర వేడుకలను పురస్కరించుకొని జిల్లా అధికారికి పూలమొక్కను అందిం చారు. మార్చి 31 నాటికి ఈ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని సహకార బ్యాంకుల్లో నిర్దేశించిన లక్ష్యం మేరకు రుణాల మంజూరు, రికవరీ పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు రాజలింగం, సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఘనంగా సుదర్శన యాగం

నిర్మల్ అర్బన్, జనవరి 2 : నిర్మల్ పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని మంగళవారం ఆలయంలో సుదర్శన యాగాన్ని వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ మహా సుదర్శన యాగానికి బీమవరం పీఠాధిపతి త్రిదండి రామచంద్ర జీయరు హాజరై యజ్ఞం నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మిక ప్రవచనాలు బోధించారు. ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్, కమిటీ సభ్యులు తదితరులున్నారు.

షీటీంను సద్వినియోగపర్చుకోవాలి

దిలావర్‌పూర్ జనవరి 2 : విద్యార్థులు, మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన షీటీంను సద్వినియోగం చేసుకోవాలని షీటీం ఎస్ఐ పీ సుమంజలి తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన దిలావర్‌పూర్ కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు షీటీంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు, విద్యార్థులకు ఆపద సమయంలో, ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు ఏదైనా సమస్య వస్తే వెంటనే షీటీం నంబర్ 8712659550కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అపర్ణ, షీటీం బృందం సభ్యులు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్సవ మూర్తుల ఊరేగింపు

కుంటాల, జనవరి 2 : మండలంలోని ఓలాలో మంగళవారం వీరాంజనేయ శివ, గణేశ్, పార్వతి, నంది సహిత, ఇప్పల ఎల్లమ్మ ఉత్సవ మూర్తుల ఊరేగింపు ఘనంగా జరిగింది. బుధవారం నుంచి ఈ నెల 5వ తేదీ వరకు విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

కార్యవర్గం

కుంటాల, జనవరి 2 : అంబకంటి మున్నూరుకాపు సంఘం 2024 సంవత్సరానికి గానూ నూతన కార్యవర్గం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయింది. అధ్యక్షుడిగా తుల గంగాసాగర్, ఉపాధ్యక్షుడిగా గోపు శివకుమార్, కోశాధికారి గోపు రాజ్‌కుమార్, కార్యదర్శిగా కార్‌గాం గజ్జారాం, సభ్యులుగా కార్‌గాం రమేశ్, కుమ్మరి సుధాకర్, నర్సయ్య, విఠల్, నారాయణ తదితరులు ఎన్నికయ్యారు. గ్రామ సర్పంచ్ ముజిగే ప్రవీణ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాములోరి అక్షింతల ఊరేగింపు

దస్తురాబాద్ : మున్యాలలో అక్షింతలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

నర్సాపూర్(జీ) : అయోధ్య రాముని అక్షింతలను పంపిణీ చేస్తున్న సేవకులు

దస్తురాబాద్, డిసెంబర్ 2 : అయోధ్య రాములోరి అక్షింతలతో మంగళవారం మున్యాల, దేవుని గూడెం గ్రామాల్లో ఊరేగించారు. మండల కేంద్రంలో ఇంటింటికీ అంక్షితలను పంపిణీ చేశారు. జడ్పీటీసీ సంతపూరి శారదాశ్రీనివాస్, సిర్ప సంతోష్, సర్పంచ్‌లు దుర్గం శంకర్, ముష్కే అంజన్న, ఉప సర్పంచ్ రాజేశ్, ప్రజాప్రతినిధులు, భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

భైంసాలో..

భైంసా, జనవరి 2 : అయోధ్య శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ సభ్యులు అక్షింతలను ఇంటింటికీ అందజేశారు. కరపత్రాలను అందజేశారు. ఇందులో పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

ముథోల్‌లో..

ముథోల్, జనవరి, 2 : మండలంలోని చించాల, తరోడా, ముద్గల్ గ్రామాల్లో యువకుల ఆధ్వర్యంలో ఇంటింటికీ అయోధ్య అక్షింతలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోధ్యలో ఆలయ నిర్మాణం, హిందూవుల ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఎంపీటీసీ భూమేశ్, సంపత్, శ్రీకాంత్, గణేశ్ ఉన్నారు.

నర్సాపూర్(జీ)లో..

నర్సాపూర్(జీ), డిసెంబర్ 2 : మండల కేంద్రంలో రాములోరి అక్షింతలను మంగళవారం ఇంటింటికీ తిరిగి పంచిపెట్టారు. బర్కుంట నరేందర్, విఠల్ రెడ్డి, బొల్లి గంగారాం, నర్సయ్య, సుభాష్, గంగాధర్, బీ ప్రవీణ్, రాజేశ్వర్, నారాయణ, భజనమండలి సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన డీఈవో

మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న డీఈవో రవీందర్‌రెడ్డి

సోన్, జనవరి 2 : నిర్మల్ మండలం ముజ్గి గ్రామంలోని ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్‌రెడ్డి మంగళవారం సందర్శించారు. పాఠశాలకు వెళ్లిన ఆయన ఉపాధ్యాయుల హాజరు పట్టిక, మధ్యాహ్న భోజన పథకం, విద్యార్థుల హాజరుశాతాన్ని పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు వచ్చేలా చూడాలని అందుకనుగుణంగా చదివించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం సుధీర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

నర్సాపూర్(జీ), డిసెంబర్ 2 : కుస్లీ గ్రామంలో మంగళవారం యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆలూరి రవి (35)ఆటో నడుపుకుంటూ జీవిస్తున్నాడు. ఆటో సరిగా నడవక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. మంగళవారం మధ్యాహ్నం మద్యం తాగి ఇంటికి వచ్చిన అతను భార్యను డబ్బులు ఇవ్వాలని గొడవ పడ్డాడు. ఇవ్వకపోవడంతో రవి గదిలోకి వెళ్లి సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబసభ్యులు నిర్మల్ దవాఖానకు తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు.

మిర్చి పంటను కాపాడుకోండి

మిర్చి పంటను పరిశీలిస్తున్న డీఏవో

కుంటాల, జనవరి 2 : కోత దశలో ఉన్న మిర్చి పంటను కాపాడుకోవాలని డీఏవో అంజి ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని ఓలా గ్రామంలోని మిరప పంటను ఆయన మంగళవారం పరిశీలించారు. కొన్నిచోట్ల మిరప పంటలో ఎండు తెగులు ఆశిస్తున్నదని పేర్కొన్నారు. దీని నివారణ కోసం బేయర్ కంపెనీకి చెందిన ఎవర్ జెల్ ఎక్స్టెండ్ అనే మందును పిచికారీ చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో సోమలింగారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాల పరిశీలన

కుంటాల, జనవరి 2 : మండలంలోని లింబా (కే) ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మంగళవారం జడ్పీటీసీ కొత్తపల్లి గంగామణి బుచ్చన్న సందర్శించారు. మన ఊరు మన బడి పథకం కింద ఎంపికైన ఈ పాఠశాలలో విద్యార్థులకు అందే సదుపాయాలను ఆమె పరిశీలించారు. సర్పంచ్ ఆనంద్ రావు, ప్రత్యేక అధికారి మసాన్ రావు, తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్, ఎంపీటీసీ సునంద గిరీశ్, వీడీసీ చైర్మన్ సిందే ఆనంద్, ఎస్ఎంసీ చైర్మన్ రాములు, హెచ్ఎం నర్సయ్య, ప్యాక్స్ డైరెక్టర్ గోనే గజ్జారాం ఉన్నారు.

రేపు కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు

భైంసాటౌన్, జనవరి 2 : ఈ నెల 4వ నుంచి ముథోల్‌లోని రబీంద్ర హైస్కూల్‌లో జూనియర్ జిల్లా బాల బాలికల కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు జరుగుతాయని దేగాం ప్రభుత్వ పాఠశాల పీఈటీ ప్రేమలత తెలిపారు. ఎంపికైన జట్టు ఈ నెల 11 నుంచి 14వ తేదీ వరకు సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో నిర్వహించే 49వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారని ఆమె తెలిపారు. ఈ పోటీలకు 2004 ఫిబ్రవరి తర్వాత జన్మించిన వారు, అబ్బాయిలు 70 కేజీలు, అమ్మాయిలు 65 కేజీలు బరువు ఉన్నవారు అర్హులని తెలిపారు. 8096044114, 7731064952, 9908970203 లకు సంప్రదించాలని సూచించారు.

ఎస్ఐకి మహోన్నత సేవా పతకం

దస్తురాబాద్,జనవరి 2 : మండల ఎస్ఐ బి.ప్రభాకర్ రెడ్డి మహోన్నత సేవా పథకానికి ఎంపిక అయ్యాడు. హైదరాబాద్‌లో గణతంత్ర దినోత్సవం నాడు ఈ మహోన్నత సేవా పథకాన్ని ఎస్ఐ అందుకోనున్నారు.కాగా ఎస్ఐకి పలువురి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

లక్ష్మణచాంద, జనవరి 2 : ఉపాధిహామీ పథకాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అడ్వాల పద్మ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఉపాధి హామీ గ్రామ సభను నిర్వహించారు. ఏపీఎం ప్రమీల, గ్రామ సర్పంచ్ సురకంటి ముత్యం రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

జీపీఎఫ్ బిల్లులు చెల్లించాలి

నిర్మల్ అర్బన్, జనవరి 2 : ఉపాధ్యాయుల జీపీఎఫ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం త్వరగా చెల్లించాలని ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జుట్టు గజేందర్ కోరారు. మంగళవారం ఎస్టీయూ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారికి వినతి పత్రం అందించారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను చెల్లించి ఉపాధ్యాయుల ఆర్థిక ఇబ్బందులను తొలగించాలని కోరారు. వెంకటేశ్వర్‌రావు, లక్ష్మీనారాయణ, షేక్ నబీ, లింగయ్య ఉన్నారు.